జిల్లాల సమాహారం

మార్పు కోసం ...

మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

27 సోమవారం, నవంబర్ 2023 పేజీలు :04



# ప్రజల తిరుగుబాటు తో బిఆర్ఎస్ భయపడుతుంది

ప్రజలను ఉద్దశించి మాట్లాడుతున్న భీమ్ భరత్.



**చేవెళ్ల:నవంబర్26 (మరో ఉదయం):**

నియోజకవర్గం లో ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లిన స్వచ్ఛందంగా ప్రజలు కాంగ్రెస్ తనను ఆహ్వానించి ఘన స్వాగతం పలుకుతున్నరని , ప్రచారం పూర్తి అయ్యే వరకు తమతోనే ఉంటున్నారని. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు. ఆదివారం పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రచారం నిర్వహించింది. బిఆర్ఎస్ అభ్యర్థి కాల యాదయ్య ను ప్రచారానికి రానియ్యకుండ ప్రజలు గ్రామాల్లో అడ్డు తగులుతున్నారని భీమ్ భరత్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో వేలది మంది రైతులు, వేలది మంది నిరుద్యోగులు అమరులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ గత ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు డబల్ బెడ్రూంలో ఊసే లేదు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బిఆర్ఎస్ ఒకటై ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు నిరుద్యోగుల పాలిట శాపంగా మారాయని ఆరోపించారు .కాంగ్రెస్ ప్రభుత్వ ని ఒక్కసారి ఆశీర్వదించండి ఆరు గ్యారెంటీ పథకాలతో అన్ని వర్గాలకు, నిరుద్యోగులను రైతులకు కార్మికులకు అండగా నిలబడుతుందని చేవెళ్ల ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు .ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి చేవెళ్లలో ఆగిపోయిన అభివృద్ధిని చేసి చూపిస్తానని అన్నారు.చేవెళ్ల నియోజక వర్గంలోని కొత్తగూడ, లచ్చిరెడ్డి గూడ, చిన్నారెడ్డి గూడ, మైతా ఖాన్ గూడ , శంకర్ పల్లి మండలం, శంకర్ మున్సిపాలిటీ పరిధిలలోని కొత్త గూడెం, లచ్చిరెడ్డి గూడ, చిన్న రెడ్డి గూడ, మైతాప్ ఖాన్ గూడ,నవాబ్ పేట్ మండలం పరిధిలోని దాతపూర్, గ్రామాలలో గడప గడప కు భీమ్ భరత్ ప్రచారం నిర్వహించారు.

**భీమ్ భరత్ కు ఘన స్వాగతం... బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతుంది. కాంగ్రెస్ ను భారీ మెజారితో గెలిపించండి. అందరికి ఆరు గ్యారంటీలు.**






ప్రజలతో కలిసి ప్రచారం చేస్తున్న భీమ్ భరత్..



జెండాలు పట్టుకుని ప్రచారం చేస్తున్న మహిళలు.



భీమ్ భరత్ ను సన్మానం చేస్తున్న యువకులు.

## 3 వ సౌత్ జోన్ ఖేలో ఇండియ ఉమెన్స్ జూడో లీగ్ ఛాంపియన్ షిప్ లో సత్త చాటిన దీపిక.

### వెండి పతకం కైవసం చేసుకున్న చేవెళ్ళ గురుకుల విద్యార్థిని

**చేవెళ్ల : నవంబర్26 (మరో ఉదయం):**

ఇటీవల త్రిస్సూర్ , కేరళ లో నిర్వహించిన 3 వ సౌత్ జోన్ ఖేలో ఇండియ ఉమెన్స్ జూడో లీగ్ 2023 - 24 పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల చేవెళ్ల విద్యార్థిని దీపిక సత్త చాటింది.(యం.పి.సి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం) చదువుతున్న దీపిక సౌత్ జోనల్ స్థాయి పోటీల్లో లో వెండి పతకం కైవసం చేసుకుంది. దీంతో డిసెంబర్ 25 నుంచి 28 వ తేదీ వరకు లక్నో లో జరగనున్న ఆల్ ఇండియా ఉమెన్స్ జూడో లీగ్ కు ఎంపిక కావడం జరిగింది. దీపిక ను ఆర్.సి.ఓ.శారదవెంకటేష్ , ఉపాధ్యాయ బృందం , పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి జోనల్ స్థాయి లో వెండి పతకం సాధించినందుకు అభినందించారు .ఆల్ ఇండియ ఉమెన్స్ లీగ్ 2023 - 24 లో విజయం సాధించాలని శుభాశీస్సులు తెలియజేశారు.






## అవినీతి పాలనకు చమరగీతం

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ సతీమణి జ్యోతి

**చేవెళ్ల: నవంబర్26 (మరో ఉదయం):**

శంకర్ పల్లి ,చేవెళ్ల, మొయినాబాద్ , షాబాద్ మండలాల వికలాంగుల సమావేశం నిర్వహించారు .చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పటు చేసిన ఈ సమావేశంలో జ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం పని చేసే పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నాలుగు మండలాల వికలాంగుల అధ్యక్షులు తమ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ప్రతి ఒక్కరు చేతి గుర్తుకి ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థి భీమ్ భరత్ ను గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గురించి ఈ సంద్భంగా వివరించారు ఇంకో పది రోజుల్లో చేవెళ్ల కు పట్టిన ధరిద్రం విడనుందని చేవెళ్ల ప్రజలకు మంచి రోజులు రాబోతన్నాయి అని ఆమే అన్నారు. అందరు నవంబర్ 30న చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞపి చేశారు.




## తెలంగాణలో బిఆర్ఎస్, బిజేపీ రెండు ఒక్కటే

### బిఆర్ఎస్ , బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలి.

### కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ముస్లిం మైనారిటీలకు రక్షణ




**చేవెళ్ల:నవంబర్26 (మరో ఉదయం):**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముస్లిం, మైనారిటీలకు రక్షణ ఉంటుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భీమ్ భరత్ అన్నారు.ఆదివారం చేవెళ్ల లో ముస్లిం మైనారిటీ సెల్ అధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారం లోకి అధికారంలోకి రాగానే మైనార్టీలకు ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో ఉన్న బిఆర్ఎస్ రెండు ఒకటై తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు .కాంగ్రెస్ రాజ్యం వస్తేనే ముస్లిం మైనారిటీలకు సరైన న్యాయం దక్కుతుందన్నారు. దేశంలో మతకలహాలు జరగకుండా అందరినీ గౌరవించే పార్టీ కాంగ్రెస్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం ముస్లిం మైనార్టీ సెల్ తరపున కాంగ్రెస్ కు మద్దతుగా భారీ ఎత్తున వేల సంఖ్యలో ముస్లిం మైనార్టీలు సభ కు హాజరై విజవవంతం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ముస్లిం మైనార్టీల పైన . క్రైస్తవ మైనార్టీల పైన నిత్యం దాడులు జరుగుతున్నాయని అన్నారు. భారతదేశంలో సర్వ మతాలకు సమానత్వం ఉందని భారత రాజ్యాంగం అన్ని మతాలకు స్వేచ్ఛ సమానత్వం ఇచ్చిందని మతాలకతీతంగా రాజ్యాంగం లిఖించబడిందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగాన్ని కాదని బిజెపి ప్రభుత్వం నిత్యం మైనార్టీలను వేధిస్తుందని రెచ్చగొట్టే ప్రసంగాలతో సోదరులైన హిందువులను మైనార్టీలపై ఉసిగొల్పుతున్నారని విమర్శించారు .వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే దేశంలో ఇలాంటి మత తత్వ అల్లర్లు జరగకుండా చూస్తుందని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రత్యేక స్థానం ఉంటుందని ముస్లిం మైనారిటీలకు క్రైస్తవ మైనారిటీలకు తాము అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు షాబాద్ దర్శన్ సున్నపు వసంత్.. చేవెళ్ల నియోజకవర్గం ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి సత్తార్ షాబాద్ మండల్ మైనార్టీ సెల్ అత్తర్ పాష. నియోజకవర్గంలోని మైనార్టీ సెల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎర్రబెల్లి దోర పోకడతో బిఆర్ఎస్ లో గుర్తింపు లేదు

## -పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీకి మరో పెద్ద షాక్ !


## -మరోసారి ఎర్రబెల్లి బీసీ బంధు పేరుతో మోసం

-గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శి సొంత వ్యవహారాలు,ఏకపక్ష నిర్ణయాలు నచ్చలేదు

-యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం

-బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షుడు గూడ రవీందర్ గౌడ్ రాజీనామా

-నేడు కాంగ్రెస్ ఇంచార్జీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరిక



**పాలకుర్తి, నవంబర్ 26 నవంబర్26 (మరో ఉదయం):**

పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పాలకుర్తి మండల సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు గూడ రవీందర్ గౌడ్ఆదివారం పార్టీకి రాజీనామా చేసినట్లు చేశారు.బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కొరకు కష్టపడి పని చేస్తున్నా తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో బీసీలు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎర్రబెల్లి దయాకర్ రావు గ్రామానికి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని గ్రామంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని ప్రజలందరూ మార్పు కోరుకుంటున్నారని తెలియజేసారు.గ్రామంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వ్యవహరిస్తున్న ఒంటెద్దు పోకడలు, సమాచారం అందించకుండా తీసుకునే ఏకపక్ష నిర్ణయాలు నచ్చలేదని తెలిపారు. ప్రజా అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ యొక్క 6 గ్యారెంటీలు అభినందనీయమని ప్రజా సేవయే లక్ష్యంగా పాలకుర్తి ప్రజల కొరకు ఎన్నో అభివృద్ధి-సేవ కార్యక్రమాలు నిర్వహిస్తు పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న హనుమాండ్ల ఝాన్సీ యశస్వి రెడ్డిని గెలిపించుకుని అభివృద్దిని సాధించుకోవాలని గ్రామానికి చెందిన 20 కుటుంబాల యువకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కాంగ్రెస్ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



# బిజెపితోనే గ్రామాలకు అభివృద్ధి

-స్థానిక ఎమ్మెల్యే ముతిరెడ్డి బట్టలు విప్పి పల్లా గో బ్యాక్ అన్న మాట ఎటుపోయే

-ఎమ్మెల్సీ ఉండగా, ఎమ్మెల్యే పదవి ఎందుకు

-బీజేపీ కి మద్దతుగా ఎమ్మార్పిఎస్ నాయకులు

-బిజెపితోనే గ్రామాలకు అభివృద్ధి

-స్థానిక ఎమ్మెల్యే ముతిరెడ్డి బట్టలు విప్పి పల్లా గో బ్యాక్ అన్న మాట ఎటుపోయే

-ఎమ్మెల్సీ ఉండగా, ఎమ్మెల్యే పదవి ఎందుకు


-బీజేపీ కి మద్దతుగా ఎమ్మార్పిఎస్ నాయకులు

**నర్మెట్ట నవంబర్26 (మరో ఉదయం):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే గ్రామాల అభివృద్ధి చెందిందని జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డిర అన్నారు..ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజున మండలంలో జనగామ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంత్ రెడ్డి ప్రచారాన్ని నిర్వహించారు. దశమంత్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ గత 10 ఏండ్లలో ఎక్కడెక్కడ భూములు కాలిగా ఉన్నా వాటిని కబ్జా చేయడం తప్ప అభివృద్ధి చేసిందేమి లేదు అన్నారు.తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తర్వాత దళితుణన్ని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చి దళితులను మోసం చేస్తున్న వ్యక్తి కెసిఆర్ అన్నారు.రాష్ట్రంలో యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోవడానికి కారణం కెసిఆర్. ఇలా అనేక రకాలుగా ప్రజలందరిని మోసం చేస్తూ రాజ్యాన్ని ఎలుతున్నాడు. ఈ అసెంబ్లీ ఎన్నిక్లలో కెసిఆర్ ను గద్దె దించాలంటే బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి రావాలన్నారు.స్థానికులు కానీ వ్యక్తులను గెలిపిస్తే సమస్యలు చెప్పుకోవడానికి హైదరాబాద్ దాక వెళ్లాల్సి వస్తుంది,అభివృద్ధి అంతమైపోతుందని అన్నారు. జనగామ జిల్లా కావడం కోసం అహర్నిశలు శ్రమించి 50 రోజుల పైగా జైలులో ఉండి జిల్లా సాధించిన వ్యక్తిని నేను, నన్ను ఆదరించి గెలిపిస్తే జనగామను అందంగా తీర్చిదిద్దానని హామీ ఇచ్చారు.బిజెపి ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బిజెపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను క్లుప్తంగా వివరించాడు.కరోనా టైంలో దేశ ప్రజలందరికి ఉచిత టీకాలు ఇచ్చి కాపాడిన వ్యక్తి ప్రధాని మోడీ. కొమ్మూరు ప్రతాపరెడ్డి అమ్ముడుపోయి,ఊసరవెల్లిలా పార్టీలు మారే వ్యక్తి అని తెలిపారు. స్థానికుడైన నన్ను ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తే మీ మధ్యలో ఉండి మీకోసం పనిచేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శీను,జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప ,జిల్లా ప్రధాన కార్యదర్శి చౌడ రమేష్ ,అసెంబ్లీ కన్వీర్ బల్ల శీను బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు రామకోటి, మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ ,గ్రామ అధ్యక్షుడు పాతూరు నారాయణరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు కోన్నె రాజు ,నాగభూషణ్ శర్మ, ఎంఆర్పీ ఎస్ నాయకులు కొంపల్లి అంబేద్కర్, సుంచురాజు, గద్దల కిషోర్, జంగిటి నాగేశ్వర్, బైరగోని ఆంజనేయులు, ముడిగొండ ప్రభాకర్ , పోలు రాజు,తదితరులు పాల్గొన్నారు.



# ఎర్రబెల్లికి మరో గట్టి దెబ్బ



-వలస ఓటర్లం కాదు "వీర సైనికులం"..!
-లక్ష్మీనారాయణ పురంలో ఖాళీ అవుతున్న కారు
-జోరు మీద ఉన్న కాంగ్రెస్ శ్రేణులు..!
-ఓటుతో బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పి తీరుతాం
-యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యం
-మల్యాల పర్ష రాములు నువ్వు సర్పంచ్ కాదు...
-సర్పంచ్ భర్త మాత్రమే గుర్తుపెట్టుకో
-వలస ఓటర్లంటూ అవమానిస్తావా
-క్షమాపణ చెప్పాలని డిమాండ్
-నీ రాజకీయ జీవితాన్ని సమాధి చేస్తాం
-బిఆర్ఎస్ పార్టీ వీడిన 20 కుటుంబాలు,ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక
-ఝాన్సీ రాజేందర్ రెడ్డిలను శాలువ కప్పి సన్మానించిన యువకులు

**పాలకుర్తి,నవంబర్26 నవంబర్26 (మరో ఉదయం):**

మేము వలస ఓటర్లం కాదు అని చైతన్యవంతమైన వీర సైనికులమని బిఆర్ఎస్ పార్టీని ఓడించి ఓటుతో బుద్ధి చెబుతామని లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన యువకులు ఓరుగంటి భాస్కర్ అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన 20 కుటుంబాల సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ భర్త పర్ష రాములు నాయకుడిగా చెలామణి అవుతూ ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్నాడని ఆరోపించారు. మల్యాల పర్షరాములు గ్రామానికి సర్పంచ్ కాదు అని కేవలం సర్పంచ్ భర్తవు మాత్రమే నని గుర్తుపెట్టుకుంటే బాగుంటుందని హితవు పలికారు. పాలకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి 150 ఓట్లు కూడా రావని అవి రాకుండా చేసే బాధ్యత యువకులుగా మేమే తీసుకుంటామని శబదం చేశారు. వలస ఓటర్లు అని అవమానించిన మల్యాల పర్ష రాములు క్షమాపణ చెప్పాలని,లేదంటే రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు.పార్టీలో చేరిన వారిలో ఓరుగంటి భాస్కర్,మల్యాల సోమరాజు,మజ్జిగ భాస్కర్,జెట్ట కుమార్,దయ్యాల నరేష్,దయ్యాల వెంకటేష్,దయ్యాల వినయ్,మజ్జిగ కృష్ణ,మజ్జిగ అశోక్, గూడ రవీందర్,బొడిగే అంజయ్య,నోముల వేణు,యాట రాజు,ఓరుగంటి



# బి.ఆర్.ఎస్ పార్టీలో భారీ చేరికలు




**నర్మెట్ట నవంబర్26 (మరో ఉదయం):**

మండల ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ నాయక్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోని మల్కాపేట గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ నుండి దాదాపు 30 మంది సీనియర్ - యువ నాయకులు తేజావత్ మోహన్ నాయక్, రాజ్ కుమార్, లకావత్ రవి, భూక్య వెంకటేష్, బానోత్ తిరుపతి, బానోత్ శ్రీకాంత్, తేజావత్ రాహుల్, బానోత్ ప్రవీణ్, అజ్మీరా నగేష్, లకావత్ అనిల్, బానోత్ వెంకట్, బానోత్ బాలు, బానోత్ విజయ్, నితిన్, గుగులోతు నర్సింహా నాయక్ తదితరులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రజలకు ఇస్తున్న సంక్షేమ ఫలాలకు , జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి డా,, పల్లా రాజేశ్వర్ రెడ్డి నాయకత్వానికి ఆకర్షతులై ఆదివారం బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారికి పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు పార్టీ కండువా కప్పి స్వాగతం తెలిపారు. పల్లా మాట్లాడుతూ...రానున్న రోజుల్లో చేరిన పార్టీ లో సముచిత స్థానం ఉంటుందని , సంక్షేమ పథకాల పరంగా కుడా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ రజిత రవి, సీనియర్ నాయకులు ఎం.డీ అజ్జు, బానోత్ మహేందర్, బానోత్ రమేష్, గడ్డం విజయ్ తదితరులు పాల్గొన్నారు.